BOOK POST- PRINTED MATTER Postal Regd.No. VSP-142/2009-2011

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు


# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : D.No. 3-178, 5th Lane,
ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040

RNI APTEL 2006/17380

Published from VISAKHAPATNAM | సంపుటి : 5 | సంచిక : 3 | ఎడిటర్ : వై.కనకరాజు | 2010 సెప్టెంబర్ 16-30 | పేజీలు : 4 | Page : I


## విశాఖ వాసులకో మహద్భాగ్యం!

క్రైస్తవనాడు
ప్రత్యేక సంచిక

### 'ఇది మునుపెన్నడూ జరగనిది!



5-9-1803 - 23-8-1890

*<u>విశాఖపట్నం :</u>* రెవ పురుషోత్తమ చౌధరి 208వ జయంతి సందర్భాన స్థానిక వై.యం.సి.ఎ. లోను, కళాభారతి ఆడిటోరియం లోను కవుల, రచయితల సమ్మేళనం, సన్మానాలు జరుపుతున్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక వై.యం.సి.ఎ. ఆధ్వర్యంలో జరుగుతున్నాయి. డా.ఎన్. జయ కుమార్ రావు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమాలు అక్టోబర్ 1 నుండి 3వరకు ఘనంగా జరుగనున్నాయి. ప్రధాన సభ అక్టోబర్ 2న సాయంత్రం 5 గం॥ల నుంచి స్థానిక కళాభారతి ఎ.సి. ఆడిటోరియంలో జరుగుతుంది. విశాఖ క్రైస్తవులకే కాక విశాఖ పరిసర జిల్లాల క్రైస్తవులకు కూడా ఈ కార్యక్రమం ఆధ్యాత్మికతను పెంపొందింపజేస్తుందనుటలో సందేహం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా నున్న కవులను, రచయితలను విశాఖలో ఒకే వేదికపై చూడగల మహద్భాగ్యాన్ని కల్గించిన కార్యక్రమ నిర్వాహకులను ఎంతైనా అభినందించాలి. **'ఇది మునుపెన్నడూ జరగనిది! ఇక ముందు ...?!'** దేవునికే ఎరుక. ఇట్టి మహత్తర కార్యాన్ని అనూహ్య రీతిన జరిగించాలంటే దైవశక్తి తోడు తప్పనిసరి. అట్టి కార్యాన్ని భుజానకెత్తుకొన్న డా.ఎన్. జయకుమార్ రావు మనో ధైర్యం అనేకులను సంభ్రమాశ్చర్యాలకు లోనుచేసింది. ఆయన తనదైన శైలిలో కార్యక్రమం ఆద్యంతం దేవుని కృపతో కొనసాగించాలని అనేకులు తమ తమ ప్రార్థనల్లో గుర్తుచేసుకొంటున్నారు. మీరు కూడా మీ ప్రార్థనాసహకారాలు అందించి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని నిర్వాహక కమిటి కోరుతుంది. కాబట్టి ఇట్టి ఘనమైన కార్యక్రమాన్ని మన విశాఖలో నిర్వర్తిస్తున్నందుకు దేవునికి స్తోత్రములు చెల్లిస్తూ ప్రార్థిద్దాం. డా. ఎన్. జయకుమార్ రావు అనుభవములోను, జ్ఞానములోను అనేకులకు మాదిరిగా ఉంటారని ఇప్పటికే పేరెన్నికగన్నారన్నది రచనానుభవం గల వారి సాక్ష్యం. వయస్సు ఎంతమీద పడినా క్రైస్తవ సాహిత్యంపై ఆయనకున్న మక్కువే ఈ కార్యక్రమానికి ఆయన్ను పురిగొల్పిందన్నది సత్య దూరం కాదు. ఆ సాహిత్యాభిమాని సంకల్పమే విశాఖలో జరగనున్న ఈ 'రాష్ట్ర స్థాయి ఆంధ్ర క్రైస్తవ కవి సమ్మేళనం-సన్మానం' కార్యక్రమం. అందరూ తప్పక పాల్గొని క్రైస్తవ సాహిత్యాన్ని మరింత బలపర్చుటకు సహకరించాలి. ఈ ఘనమైన కార్యక్రమంలో అనేక మంది ప్రముఖులు పాల్గొంటున్నారు. ఆయా వివరాలు ఈ పత్యేక సంచికల్లో తదుపరి పేజీల్లో పాఠకులు చూడగలరు. కార్యక్రమం ఆద్యంతం దైవచిత్తానుసారంగా జరిగేట్లు ప్రార్థించాలని మరోసారి కోరుతూ.. ఇట్టి కార్యక్రమాల ద్వారా క్రైస్తవుల ఆధ్యాత్మిక మరింత బలపబడుతుందని నమ్ముతూ జరిగే ఈ కార్యక్రమాన్ని బట్టి ఆనందిస్తూ.. తన వంతు సహకారం అందించుటకు క్రైస్తవనాడు ఎప్పుడూ ముందుంటుందని అందరికి సవినయంగా తెలియజేస్తున్నాం. మనం ఒకరికొకరం పరస్పర క్షేమాభివృద్ధి కల్గించుకొనుట దేవుని చిత్తం. అది క్రైస్తవనాడుకు శిరోధార్యం. విశాఖ క్రైస్తవులు ఓ ప్రవాహంలా కదలివచ్చి కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలన్న నిర్వాహకుల మనోవాంఛను దేవుడు సఫలం చేయాలని ప్రార్థించువారిలో మేమూ ఒకరిమని తెలియజేయుటకు సంతోషిస్తున్నామని ఇప్పటికే ఈ కార్యక్రమాన్ని గూర్చి ఎరిగిన క్రైస్తవులు క్రైస్తవనాడుకు తెలిపారు. దేవుడు మన కోరిక సఫల పరచును గాక!

**రాష్ట్ర స్థాయి ఆంధ్ర క్రైస్తవ కవి సమ్మేళనానికి విచ్చేస్తున్న ప్రముఖులకు స్వాగతం! సుస్వాగతం!!**

-విశాఖ క్రైస్తవులు

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము

# కార్యక్రమ లక్ష్యం!

**'లక్ష్యం మనది - నెరవేర్పు దేవునిది!'**



డా.ఎస్. జయకుమార్ రావు

తెలుగునాట పుట్టిన క్రైస్తవులు భారతీయులే గదా. మనం భారత క్రైస్తవులం. ఈ గడ్డ బిడ్డలం. మనది తెలుగు భాష.

అధునిక ప్రక్రియలో పల్లవించిన పిల్ల మొక్కల నుండి, వటవృక్షాలై ఊడలు దిగిన కవులెందరో ఉన్నారు. కొందరు పిన్నలు, కొందరు పెన్నలు. అందరూ వాడేది పెన్నులే. తళుక్కున ఒక తలపు. అందర్నీ ఒక వేదిక మీదకి తెస్తే! ఎవరెవరు ఏమేమి రాశారో అందరికీ తెలుస్తుందా గదా. మనకి తెలిసిన వారిని ఒక దగ్గరకు చేరిస్తే, తర్వాత్తర్వాత మనకు తెలియని కవులు బయల్పడతారు గదా. అప్పుడందరూ అందరికీ తెలుస్తారు గదా. అటకెక్కిన కవితలు అందల మెక్కుతాయి గదా. పుంఖాను పుంఖలుగా కవితలు పుట్టుకొస్తే, ఆ నిష్పత్తిలోనే ప్రచురణ కర్తలు ఉత్తరీయాలతో సిద్ధపడి వస్తారు గదా. మరుగున పడిన కవితా వరాలకు విస్తృత ప్రచురణ దొరుకుతుంది గదా. మన కవులకు విలువలు, సంపన్నవలువలు. సమ్మేళనాలు, సన్మానాలు. సమాజ శ్రేయస్సు, సాంఘిక యశస్సు ప్రోత్సాహకాలు, ఉత్సాహకాలు, ఉత్సవాలు. భరతమాత బిడ్డలమైనందుకు అందరితో సమాన స్థాయి.

సాధారణ క్రైస్తవ భాషలో ఇంకా వృద్ధ వ్యర్థ పదాలు, అటు గ్రాంధికమూ, ఇటు వ్యావహారికమూ కాని ముదుసలి పద ప్రయోగాలు చెలామణీ అవుతున్నాయి. క్రైస్తవేతరులలో చదువుకున్న సామాన్య పాఠకులకు మన "కృపామహదైశ్వర్యాలు, మహిమాతిశయాలు" ఓ పట్టాన అంతుపట్టవు. మన భాషలో మార్పు రావాలి. అందరికీ ఆమోదయోగ్యం కావాలి. ఇవి ఈ కవి సమ్మేళనం ధ్యేయాలు. ప్రతి ఉద్యమం స్వల్ప స్థాయిలో ప్రారంభమై, భావిలో ప్రభంజనమౌతుంది.

"జ్ఞానుల నాలుక మనోహరమైన జ్ఞానాంశములు పలుకును" సామె. 15:2 "అతడు

కవి సార్వభౌమ రెవ. పురుషోత్తమ చౌధరి 2

విశాఖ వై.యం.సి.ఎ.

# రాష్ట్రస్థాయి ఆంధ్రక్రైస్తవ కవి

**రిజిస్ట్రేషన్ : 01-10-2010 ఉ॥ 11 గం॥**

# 2010 అక్టోబర్

**అందరూ ఆహ్వానిత**

## కార్యక్రమ సరళి

**01-10-2010**

*ప్రథమ సభ :*

చైర్మన్- కళాప్రపూర్ణ డా॥ **జాలాది కవి**

| | |
|---|---|
| కవితా పఠనము సన్మానము | : మధ్యాహ్నం 2.00 నుండి 4.00 గం॥ల వరకు |
| టీ విరామం | :4.00 గం॥ - 4.30 గం॥ల వరకు |

*ద్వితీయ సభ :*

| | |
|---|---|
| కవితా పఠనము /సన్మానము | : 4.30 గం॥-6.30 గం॥ల వరకు |
| డిన్నర్ | : 8 గం॥లకు |

**02-10-2010**

| | |
|---|---|
| బ్రేక్‌ఫాస్ట్ | : 8 గం॥లకు |
| *మూడవ సభ* | : **డా.కె.యస్. చంద్రశేఖర్** AIR |
| కవితా పఠనం | : ఉ॥ 9 గం॥-10.30ని॥ల వరకు |
| టీ విరామం | : 10.30 - 11 గం॥ల వరకు |
| *నాల్గవ సభ* | : కళాప్రపూర్ణ, పద్మశ్రీ డా॥ **జ్ఞానానంద కవి** |
| వచన రచనల పఠనం | : క్రైస్తవ సమాజం - కథ, కథన రీతులు 11గం॥ - 12.30 వరకు |
| లంచ్ | : 1.00 గం॥ |

02-1

*అయి*

❖ ప్రథ

శాస్త్రీం

AIR

❖ "శ

డా॥

ఆవిష్క

కృతి

అవిష

❖ కవి

స్వా

విశిష్ట

03-1

బ్రేక్‌ఫా

సైట్-

లంచ్

వీడ్కో

ం నా నామము నెరిగినవాడు గనుక నేనతని ఘనపరతును" కీర్త. 91:14

208వ జయంతి సందర్భాన

ఆధ్వర్యంలో

ం సమ్మేళనం, సన్మానం

YMCA

1, 2, 3

లంచ్ : 01-10-2010 మ॥ 1 గం॥

తులే!

10-2010

దవ సభ : 5.30గం॥ - 6.30 వరకు

మాంధ్ర క్రైస్తవ వైతాళికుడు పురుషోత్తమ చౌధరి

య గానాలాపనా తరంగాలు డా॥ కె. చంద్రశేఖర్

శాస్త్రీయ సంగీతాచార్యులు (రిటైర్డ్) గారి ఆధ్వర్యంలో.

మనసులోతుల్లోకి దూరి..."

న్. జయకుమార్ రావు గారి కవితా సంపుటి

కరణ - మరియు సన్మానం.

భర్త : రెవ.డా॥ అరుణ్ కుమార్ కె. మహంతి

ష్కర్త - ముఖ్య అతిథి : రెవ. డా॥ దాస్‌బాబు,
హైదరాబాద్

ం సార్వభౌమ రెవ. పురుషోత్తమ చౌధరి

మ్మారక ట్రస్టు ప్రారంభ సంరంభం

ష్ట అతిథి : శ్రీ వందేమాతరం శ్రీనివాస్

డిన్నర్ : 9.30 గం॥లకు

---

10-2010 పాల్గొన కవులకు...

| | |
|---|---|
| ఫాస్ట్ | : 8 గం॥లకు |
| సీయింగ్ | : ఉ॥ 9 గం॥ల నుండి (కోరిన వారికి కోసం) |
| చ్ | : 1.00 గం॥ |
| ల్లు | : లంచ్ తదుపరి |

# మీరు చదువలేదా?



తెలుగు క్రైస్తవ కవులకు రెవ. పురుషోత్తమ చౌధరి ఆధ్యుడనదగినవారనుట నిర్వివాదాంశం! తరాలుగా ఎందరో పుడుతున్నారు, గిడుతున్నారు! కాని వారిలో సార్థకనామధేయులు కొందరేననుట సత్యదూరం కాదు. అట్టి సార్థకనామధేయులెందరో లోకాన ఉన్నప్పటికి మన తెలుగు క్రైస్తవ రచయితల్లో చూస్తే రెవ. పురుషోత్తమ చౌధరి అగ్రగణ్యులని వింటుంటాం. రాష్ట్రవ్యాప్తంగా క్రైస్తవులు ఏదోరూపాన ఆయన్ని తలవని రోజంటూ ఉండదు. ఉన్నదంటే అది నమ్మశ్యంకానిది! ఇప్పటి తరములోనే కాదు గాని అనేక తరాల్లోనున్న వారిలో ఎవరినైనా 'మీ తాత పేరేంటి?' అని మనం ప్రశ్నిస్తే జవాబు రావచ్చేమో గాని 'ముత్తాత పేరేంటి?' 'ఆయనకు తండ్రి పేరేంటి?' అని ప్రశ్నిస్తే మాత్రం నోరెళ్లబెట్టుట ఖాయం. రెవ. పురుషోత్తమ చౌధరి కుటుంబం మాత్రం అందుకు భిన్నంగా కన్పడుతుంది. ఆయన కుటుంబస్థులు రాష్ట్రవ్యాపితంగా ఉన్నారని వింటుంటాం. అనేక చోట్ల వారిని చూస్తుంటాం. అది రెవ. పురుషోత్తమ చౌధరికి దేవుడిచ్చిన ఘనతని నాకన్పిస్తుంది. ఆయన ప్రభువునందు నిద్రించి ఇప్పటికి 120 సంవత్సరాలు గతించాయి. అయినా మన ప్రభువైన యేసుక్రీస్తును మహిమ పరుస్తూ ఆయన వ్రాసిన పద్యాలు, కవితలు, రచనలు మనలో అనేకులచే నిరంతరం జ్ఞాపకం చేసుకోబడుతున్నాయి. తద్వారా ఆయన రాష్ట్ర క్రైస్తవులచే కొనియాడబడుచున్నారు. అందుక్కారణం... 'మీరు చదువలేదా?' అన్న యేసు మాటేనని నా ప్రగాఢ విశ్వాసం. ఎవరైనా ఏదైనా చదవాలంటే వ్రాసేవారుండి వ్రాయాలిగా! ఆ వ్రాసిందేదో అయితే ఏం లాభం? వ్రాసిందేదైనా అది ప్రభువును మహిమపర్చాలిగా! మనం మన రాతల్లో, చేతల్లో ప్రభువును మహిమపరిస్తే ఆయనే మనల్ని ఘనపరుస్తారన్నది క్రైస్తవనాడు మొదటినుండి చెబుతున్నదే. రెవ. పురుషోత్తమ చౌధరి తన ప్రతి రచనలోనూ నాడున్న ప్రజలకు ప్రభువును ప్రస్ఫుటీకరించారు. అవి నేటికీ వన్నె తగ్గక అలరారుచుండుట సంభ్రమాశ్చర్యం. అవి అక్షర సాక్ష్యంగా నేటికి విరాజిల్లుతున్నాయి. మనల్ని ఆహ్లాదపరుస్తున్నాయి. ఎందరికో అవి మార్గనిర్ధేశాన్ని చూపుతున్నాయి. సజీవంగా తరాల సాక్ష్యంగా అవి నిలబడి ఎందర్నో పురిగొల్పుతున్నాయి. తరాలు సాక్ష్యం కలిగిన కుటుంబంగా రెవ. పురుషోత్తమ చౌధరి కుటుంబాన్నీ నిస్సందేహంగా పేర్కొనవచ్చు. ధనంతో ఏర్పాటు చేసిన సంస్థలేవైనా ఓ నాటికి కనుమరుగవచ్చు గాని దేవుని మహిమపరచే రాతలు, తదనుగుణమైన చేతలు మాత్రం తరతరాల దీవెనలుగా మారుతాయన్నది బైబిలు భరోసా. అందుకు రెవ. పురుషోత్తమ చౌధరి జీవితమే ఓ ఉదాహరణ! అట్టి వారిని గుర్తుచేసుకొనుట మాత్రమే మనల్ని దేవునిలోను లోకంలోను ఘనపర్చదని ఎరగాలి. ఆయన కుటుంబీకులు నేటికి కూడా ఆయన పేరే చెప్పుకొనుట వింటుంటాం. ఆయన కుటుంబస్తులుగా తమను క్రైస్తవ లోకానికి పరిచయం చేసుకుంటున్నవారు ఆయన చేసినట్లు దేవుని సేవ చేయాలని, అనేకమందికి సహకారులుగా ఉండాలని కోరుకుంటున్నవారెందరో గలరు. క్రైస్తవుల్లో అందుకు సంబంధించిన చర్చలు అనేక చోట్ల జరుగుటా చూస్తున్నాం. అలాగే నేడున్న మనము కూడా భావితరాలకు ఓ మాదిరి చూపాలి. ఆ మాదిరి ఆయా తరాలను క్రీస్తు దరికి చేర్చాలి, దేవునిలో బలపర్చాలి. లోకం దాన్ని గుర్తించాలి. మనల్ని బట్టి లోకంలో చర్చలు జరగాలి. ఆ చర్చల సారాంశం అనేకులకు మహిమకరంగా అన్పించాలి. అప్పుడే మనద్వారా క్రీస్తుకు తద్వారా దేవునికి ఘనత ప్రభావాలు చెందగలవు. అలా మనం జీవిస్తే మనల్ని గురించి మన భావితరాల వారునూ బహు ఘనంగా చెప్పుకోగలరు. దేవుడట్టి కృప మనందరికిని దయచేయాలని ఆశిస్తూ...

రాజు. కె.

★ 'ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము....
మా కొరకు ప్రార్థించుడి'

ఆహ్వానితులు

**ముఖ్య అతిథి**

రెవ. **డా.దాస్‌బాబు** గారు (హైద్రాబాద్)

అంతర్జాతీయ తెలుగు, గ్రీకు బాష సాహితీ పండితులు

**విశిష్ట అతిథి**

శ్రీ **వందేమాతరం శ్రీనివాస్** గారు

ప్రముఖ సినీ సంగీత దర్శకులు

**ప్రియ అతిథి**

శ్రీ **డొక్కా మాణిక్య వరప్రసాద్ రావు** గారు

రాష్ట్ర విద్యా శాఖా మంత్రివర్యులు

మరియు

**పురుషోత్తమ చౌదరి ట్రస్ట్ బోర్డ్ మెంబర్లు**

గౌరవ అతిథులు

శ్రీ **ద్రోణంరాజు శ్రీనివాస్** గారు

ఎం.ఎల్.ఎ. విశాఖ

శ్రీ **మళ్ల విజయ ప్రసాద్** గారు

ఎం.ఎల్.ఎ. విశాఖ పశ్చిమనియోజకవర్గం

శ్రీ **కంబంపాటి హరిబాబు** గారు

Ex.ఎం.ఎల్.ఎ. (విశాఖ)

శ్రీ **ఎస్.ఎ. రెహమాన్** గారు

Ex. ఎం.ఎల్.ఎ. (విశాఖ), ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ

శ్రీ **డి.వి. సుబ్బారావు** గారు

Ex.మేయర్ (విశాఖ)

**కృతిభర్త**

రెవ.డా. **అరుణ్ కుమార్ కె. మహంతి**

*కార్యక్రమంలో ఓ భాగం...*

డా. **ఎన్. జయకుమార్ రావు** గారి

# " మనసులోతుల్లోకి దూరి... "

## కవితాసంకలనం ఆవిష్కరణం



*ఆహ్వానించువారు:* డా. ఎం. జయకుమార్ రావు (ఫౌండర్ - ఛైర్మన్), రోలండ్ విలియమ్స్ (వైస్ ఛైర్మన్), రెవ. డా. అరుణ్‌కుమార్ కె. మహంతి (వైస్ ఛైర్మన్), జి. మాత్యూపీటర్ (కార్యదర్శి), పి. స్టానీ సుందర్ రాజ్ (గౌరవ కోశాధికారి)



Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 3-178, 5th Lane, Adarsh Nagar, Visakhapatnam - 530 040, Andhra Pradesh.
Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20